పెన్ పవర్
నెల్లూరు । తిరుపతి । చిత్తూరు

## పల్లకిలో విహరించిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 26 :** శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో వెలసియున్న శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ చెంగల్వరాయ స్వామి వార్ల ఆడికృతిక బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా పదవ తిరునాళ్లను పురస్కరించుకొని శుక్రవారం రాత్రి శ్రీవల్లి, దేవసేన సమేత చెంగల్వరాయ స్వామి వారి పల్లకి సేవను వైభవంగా నిర్వహించారు. ఈ పల్లకి సేవ వీక్షించడానికి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. స్వామి అమ్మవార్లను దర్శించుకుని పునీతులైనారు.

సమస్యలు దండి
– పాలకులు ఇటువైపు చూడరండి..
మండలానికి కూత వేటు దూరంలో ఉన్న
అధికారులు, నాయకులకు కనిపించని ఆ గ్రామం...







# ఎదుగు బొదుగు లేని ఎగువ తాగేలి... సమస్యలతో కూనరెళుతున్న కుగ్రామం...

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 26**

గ్రామాలను అభివృద్ధి చేసి ప్రగతి పథంలో నడిపిస్తాం అని పాలకులు ఒకపక్క చెపుతున్న ఇప్పటికీ కనీస మౌలిక వసతులను నోచుకోక ఎదుగు బోదుగు లేక సమస్యలతో కూనరిల్లుతున్న కుగ్రామం.. పెళ్లకూరు మండల కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ సమస్యలతో నిత్యం ఆ గ్రామ ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటూ జీవనం సాగిస్తున్నారు. పెళ్లకూరు మండలంలోని ఎగువతాగేలి గ్రామం లో సుమారు 50 కుటుంబాలు జనాభా 300 పైగా జీవనం సాగిస్తున్నారు. ఆ గ్రామం అంతా ఎక్కువగా దళిత కుటుంబంలే వీరికి ఇప్పటివరకు పక్కా గృహాలు లేక కొందరు పూరి గుడిసెలలో జీవనం సాగిస్తున్నారు. వర్షాకాలం వీరి బాధలు వర్ణాతీతం ఆ గ్రామం చుట్టూ చెరువులు ఉండటంతో వర్షాకాలంలో ఎక్కడ చెరువులు తెగి ఆ గ్రామాన్ని ముంచెత్తుతాయి అన్న భయంతో ప్రాణాలు పిడికెట్లో పెట్టుకొని జీవనం సాగించవలసిన పరిస్థితి అందరూ వ్యవసాయ కూలీలు కావడంతో తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలకు పంపించలేని పరిస్థితి గ్రామం నుంచి చెంబేడు , పెళ్లకూరు పాఠశాలలు మాత్రమే వీళ్ళ కు సౌకర్యం కలదు. పైగా దూరం రహదారి సక్రమంగా లేకపోవడం వర్షాకాలం వస్తే పొలాల మధ్యలో చెంబేడు కు వెళ్ళవలసి ఉండడంతో పిల్లలను ప్రభుత్వ పాఠశాలకు ఆర్థిక స్తోమత, రవాణా వ్యవస్థ లేక ప్రాథమిక విద్యకు స్వస్తి పలుకుతున్నారు. అందరూ వ్యవసాయ కూలీలు కావడంతో దారిద్ర రేఖ కు దిగువ ఉండడంతో వ్యవసాయ కూలీల పనుల నిమిత్తం పెద్దలు బయటకు వెళ్లడంతో ప్రాథమిక పాఠశాలకు వెళ్ళవలసిన పిల్లలు కూడా చిన్నపిల్లలను ఆడిపిచ్చుకుంటూ ఇంటికే పరిమితం అవుతున్నారు. ఉన్న ఒకటి రెండు తరగతులలో కూడా ఎవరు చేరక కేవలం ఒక విద్యార్థితో పాఠశాల నెట్టుకొస్తున్నారు. చిన్నపిల్లలను అంగన్వాడికి పంపించాలన్న అంగన్వాడి కేంద్రం లేక పోవడంతో పిల్లలు ఎదుగుదల లేకుండా బలహీనంగా ఉన్నారు. శిశు సంక్షేమ శాఖలో బోలెడు నిధులు ఉన్న ఇలాంటి చోట అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడంతో ప్రభుత్వ ఉద్దేశానికి గండి పడుతుంది. గత వారం రోజుల నుంచి త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందికి గురి అవుతున్నామని ఆ గ్రామ ప్రజలు వాపోతున్నారు. వీధి దిపాలు వెలగకపోవడంతో చుట్టుపక్కల పొలాల్లో ఉండడంతో రాత్రి వేళలో విష సర్పాల బెడద ఎక్కువ ఉండడంతో ఇంటి నుండి బయటకు రాలేని పరిస్థితి. పాలకులు, అధికారులు ఈ గ్రామాన్ని కన్నెత్తి చూచే పరిస్థితి కూడా లేదని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

### ఈశ్వరవాక మధు రెడ్డి వయసు:50 సంవత్సరాలు



మాకు దగ్గరలో చెంబెడు గ్రామం ఉంది. అటు ప్రక్క సుమారు 20 గ్రామాలు ఉన్నాయి. రోడ్డు వసతి లేకపోవడంతో చెంబేడు నుంచి ఒక కిలోమీటర్ రోడ్డును మా ఊరికి ఏర్పాటు చేస్తే మా ఊరి తో పాటు 20 గ్రామాలకు దూరం తగ్గడంతో పాటు గ్రామాల అభివృద్ధి జరుగుతాయి. కాబట్టి ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా రోడ్డు వసతి కల్పిస్తే ప్రయోజనం ఉంటుంది. వసతి కల్పిస్తారని ఆశగా ఎదురు చూస్తున్నాం.

### ఎడిచర్ల రమణయ్య వయసు 60 సంవత్సరాలు



దశాబ్దాల కాలంగా ఎన్నికల అప్పుడు నాయకులు వచ్చి అది చేస్తాం ఇది చేస్తాం అని చెప్తారే గాని వారి దృష్టికి పక్కా గృహాలు నిర్మించమని విషయం తీసుకు వచ్చినప్పటికీ పాలకులు కానీ, అధికారులు కానీ పట్టించుకున్న పాపాన్ని పోలేదు. ఇకనన్నా పక్కా గృహాలు మంజూరు చేసి నిర్మిస్తారని ఆశగా ఎదురుచూస్తున్నాము.

### పైపూరు చెంచు రాజు వయసు 35 సంవత్సరాలు

నాకు ఇద్దరు పిల్లలు రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితి మాది కూలి పనుల నిమిత్తం నేను నా భార్య ఇద్దరం పనులకు వెళుతుంటాం పిల్లలను అంగన్వాడి పాఠశాలకు పంపాలంటే ఇక్కడ అంగన్వాడి సౌకర్యం లేకపోవడంతో పెద్ద పిల్లలు, చిన్నపిల్లలను పట్టుకోవలసిన పరిస్థితి దీనివల్ల బిడ్డల భవిష్యత్తు నాశనం అవుతుంది. దయచేసి మా ఊర్లో ఒక మినీ అంగన్వాడిని ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాము.



## తలసేమియా వ్యాధిపై అవగాహనా సదస్సు



**కావలి: పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) 26**

తలసేమియా వ్యాధి పీడిత బాలలకు రెడ్ క్రాస్ అండగా ఉంటుందని రెడ్ క్రాస్ తలసేమియా డే కేర్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ పామూరు శ్రీధర్ తెలిపారు. శనివారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పట్టణంలోని అర్బన్ హెల్త్ సెంటర్ సూపెర్వైసర్లు, సిబ్బంది, ఏయన్ యంలు,సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు తలసేమియా వ్యాధిని గుర్తించడంపై అవగాహన కల్పించారు. డిప్యూటీ డి యం హెచ్ ఓ డాక్టర్ పి బ్రిజిత, అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మేఘనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ, తలసేమియా పుట్టుకతో వచ్చే జన్యుపరమైన వ్యాధి అని అన్నారు. ఈ వ్యాధి ఉన్న పిల్లలకు బోన్మారో నుండి రక్తం ఉత్పత్తి కాదని, వారి ప్రాణాలు కాపాడాలంటే తరచూ రక్తం ఎక్కించాలని అన్నారు. సామాజిక ఆరోగ్య అధికారులు, కార్యకర్తలు తమ పరిధిలోని రక్తహీనత కలిగిన పిల్లలను కనిపెట్టి, రెడ్ క్రాస్ కు సమాచారమిస్తే, తాము వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి, వ్యాధి ఉన్నవారికి ప్రతీ నెలా ఉచితంగా రక్తం ఎక్కించడంతో పాటు, మందులు, బలవర్ధక ఆహారం ఉచితంగా అందిస్తామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో చదివే విద్యార్థులకు హీమోగ్లోబిన్ పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి తలసేమియా చిన్నారులను ఆదుకునేందుకు విశేషకృషి చేస్తున్నారని, వారి స్ఫూర్తితో సామాజిక ఆరోగ్య కార్యకర్తలు తమకు సహకరించాలని రెడ్ క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ రమ్య కోరారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మరియు తలసేమియా ఆసుపత్రి కన్వీనర్ కె హరినారప రెడ్డి, రోటరీ క్లబ్ అధ్యక్షులు ఏ రమేష్ రెడ్డి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీనే

-డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి





**శ్రీకాళహస్తి – పెన్ పవర్,జూలై 26**

అణగారిన వర్గాలను అక్కున చేర్చుకొని ఆదరించి, వారికి కూడు,గుడ్డ మరియు ఉపాధిని చూపెట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బడుగు జీవితాలలో వెలుగులు నింపిన సంక్షేమ రథసారథి తెలుగుదేశం పార్టీయే అని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఈరోజు ఆరవ వార్డు, పద్మశాలి పేట లోని ప్రజలను కలిసి గడచిన సంవత్సర కాలంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాలను తెలియపరచి, స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందకుండా, వివక్షతకు గురైన వారికి అండగా నిలిచి అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న సియం చంద్రబాబు నాయుడు కి, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ కి, లోకేష్ బాబు కి, శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కి ప్రజలు తమ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకున్నారు. నిత్యం దాడులు, దౌర్జన్యాలు చేస్తూ శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని కబ్జాలకు నిలయంగా మార్చి వేసిన గత ఎమ్మెల్యే అరాచక పాలనకు భిన్నంగా ప్రస్తుత ఎమ్మెల్యే సుధీర్ బాబు తమ బాగోగులు చూసుకుంటూ జనరంజకంగా పరిపాలిస్తున్నాడు అని, సుధీర్ రెడ్డి మరో ముప్పై సంవత్సరాల పాటు శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఇదే విధంగా సేవలందించాలని ప్రజలు ఆకాంక్షను వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరధాచారి, వన్నియకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, క్లస్టర్ ఇన్ఛార్జి పేట బాలాజీ రెడ్డి, శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, శ్రీకాళహస్తి పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్, పద్మశాలి సాధికార సమితి తిరుపతి పార్లమెంటు నాయకుడు తీర్థం వెంకటేశ్వర్లు, వీరాస్వామి, నాగరాజమ్మ, మైనారిటీ విభాగం నాయకుడు జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శకులు

**పేదరిక నిర్మూలనకు కలిసి రండి : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**



**చిత్తూరు,పెన్ పవర్, జులై 26 :**

నేటి బంగారు కుటుంబాలే రేపటి మార్గదర్శకులని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అన్నారు. శనివారం సాయంత్రం పి-4 కార్యక్రమంకు సంబంధించి గ్రామ సభల నిర్వహణ, బంగారు కుటుంబాలు, మార్గదర్శకుల ఎంపిక తదతర అంశాలపై వర్చువల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ప్రతి సచివాలయంలో 10 మంది మార్గదర్శకులను ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజు పి.4 పై వర్చువల్ కాన్ఫరెన్స్ నిర్ణయించ బడుతుందని,మార్గదర్శకాలను గుర్తించే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఎమ్మార్వోలు,ఎంపీడీవోలు,పి4 బంగారు కుటుంబాల కార్యక్రమాలల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. గ్రామ సభలు నిర్వహించి,డోర్ టు డోర్ వెరిఫై చేసి ఎంపిక ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో పేదరిక నిర్మూలనలో పి.4 కార్యక్రమం కీలకంగా వ్యవహరించనున్నదని, పూర్తి స్థాయిలో అమలు అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన సమస్యలు,సలహాలు సూచనలు తెలియజేయాలన్నారు. అర్హులైన పేద కుటుంబాలను గుర్తించడంతో పాటు వారిని దత్తత తీసుకునేందుకు మార్గదర్శిలను గుర్తించి ప్రోత్సహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు,ప్రవాసాంధ్రులను కూడా భాగస్వామం చేసుకొని బంగారు కుటుంబాల దత్తత ఎంపిక నమోదు క్షేత్ర స్థాయిలో వేగవంతంగా పూర్తి చేసి తప్పక ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు. మార్గదర్శకాలు గుర్తించిన అనంతరం ఒక్కొక్కరు కనీసం పది మందిని దత్తత తీసుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామానికి చెందిన ఎన్నారైలు, పారిశ్రామిక వేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని ఒకవేళ స్థానికంగా మార్గదర్శులు లేకపోతే అప్పుడు స్థానికేతరులను అనుసంధానం చేయాలన్నారు. ఎంపీడీవోలు, తాసిల్దారులతో పలు పి 4 బంగారు కుటుంబాలపై ఆరా తీశారు. మున్సిపల్ కమిషనర్లు కూడా బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు ప్రతిరోజు సాయంత్రం ఐదున్నర గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బంగారు కుటుంబాల మార్గదర్శుల ఎంపికపై సమీక్షించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఓ, డీఈవో,ఎంపీడీవోలు, తాసిల్దారులు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వ్యాపారస్తులు వాహనదారులు సహకరించాలి..

## సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ హెచ్చరిక..






**సూళ్లూరుపేట,పెన్ పవర్, జూలై 26**

సూళ్లూరుపేట సిఐ మురళీకృష్ణ ఆధ్వర్యంలో శనివారం సూళ్లూరుపేట పట్టణంలో ట్రాఫిక్ ను ఉల్లంఘిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకున్నారు. రోడ్డుకిరువైపులా ఉన్న హోర్డింగ్స్ సూళ్లూరుపేట మున్సిపాలిటీ వారి సహకారంతో పూర్తిగా తొలగించడం జరుగుతుందని, వ్యాపారస్తులు కూడా ట్రాఫిక్కు అంతరాయం కలిగించకుండా వ్యాపారం చేసుకోవాలని, సూళ్లూరుపేట బజార్ వీధిలో కూడా సెంటర్ పార్కింగ్ పెట్టేందుకు షాప్ యజమానుల తో మాట్లాడి త్వరలో నిర్ణయం తీసుకుంటామని, రోడ్లపై తోపుడుబండ్లతో వ్యాపారం చేస్తున్న వాళ్లు రోడ్డు మార్జిన్ కాలువల వద్ద పెట్టుకోని వ్యాపారం చేసుకోవాలని, సూళ్లూరుపేట బజారు వీధుల్లో టూ వీలర్స్ ఎక్కడపడితే అక్కడ పార్కింగ్ చేస్తే 1000/- జరిమానా విధించడం జరుగుతుందని, చుట్టుపక్కల ఉన్న కంపెనీల నుండి సూళ్లూరుపేట లోకి వందలాది బస్సులు రాత్రి పగలు అని తేడా లేకుండా తిరుగుతున్నాయని కాబట్టి ప్రజలు వ్యాపారస్తులు ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా సహకరించాలని, ఎస్పీ సూచనల మేరకు నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ సిబ్బంది కలిసి సుమారు 2 లక్షలు రూపాయలు పెట్టి డ్రోన్ తీసుకోవడం జరిగిందని, నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నట్టు సమాచారం వచ్చిన డ్రోన్ సహాయంతో వాళ్లను పట్టుకోవడం జరుగుతుందని, బహిరంగ ప్రదేశాలలో గంజాయి మత్తు పదార్థాలు, ఆల్కహాల్ సేవించేవారికి హెచ్చరిక జారీ చేస్తున్నామని, నాయుడుపేట సబ్ డివిజన్ లో అందరూ డ్రోన్ పరిధిలో ఉంటారని గమనించి నడుచుకోవాలని, చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో గంజాయి సంబంధించి మీకేదైనా వివరాలు తెలిస్తే పోలీసులకు తెలియపరచాలని మీ వివరాలు గోప్యంగా ఉంచబడతాయని, గడిచిన 20 రోజుల్లో సుమారు 16 మందిని అరెస్టు చేసి దాదాపు 100 కిలోల గంజాయిని పట్టుకోవడం జరిగిందని, ప్రతి ఒక్కరు సహకరించి గంజాయి రహిత ప్రాంతంగా ఉంచుకోవాలని సిఐ మురళీకృష్ణ తెలిపారు. ఈయన వెంట సూళ్లూరుపేట ఎస్సై బ్రహ్మానాయుడు, తడ ఎస్సై కొండప నాయుడు, శ్రీహరికోట ఎస్సై స్వప్న మరియు కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# అన్నమేడు ప్రభుత్వ పాఠశాలలో భోజనశాల ప్రారంభం



**నాయుడుపేట, పెన్ పవర్, జూలై 26**

నాయుడుపేట మండలంలోని అన్నమేడు జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన వసతి కోసం దాతల సాయంతో నిర్మించిన భోజనశాలను శనివారం ప్రారంభించారు.సన్నారెడ్డి పవనమ్మ జ్ఞాపకార్థం ఆమె సోదరుడు దువ్వూరు కుమారస్వామి రెడ్డి తన స్వంత నిధులు 10 లక్షల 50 వేల రూపాయలతో అన్నమేడు పాఠశాలలో భోజనశాలను నిర్మించారు. కాగా శనివారం భోజనశాలను సన్నారెడ్డి పవనమ్మ భర్త సన్నారెడ్డి విజయ మోహన్ రెడ్డి ప్రారంభించి, పాఠశాలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి బి మునిరత్నం మాట్లాడుతూ 10 లక్షల 50 వేల రూపాయల వ్యయంతో అన్నమేడు పాఠశాలలో దాతలు దువ్వూరు కుమారస్వామి రెడ్డి, సన్నారెడ్డి విజయ్ మోహన్ రెడ్డి లు భోజనశాలను నిర్మించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కౌన్సిలర్ దువ్వూరు లక్ష్మీనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు,పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా సుబ్రహ్మణ్యం రెడ్డి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 26 :**

బిజెపి తిరుపతి జిల్లా ఉపాధ్యక్షుడిగా మేళగారం సుబ్రహ్మణ్యం రెడ్డిని నియమిస్తూ ఆ పార్టీ అధిష్ఠానం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా ఆయనకు నేతలు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్, జిల్లా అధ్యక్షులు సామంచి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ది స్కూల్‌లో పింక్ కలర్ డే






**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 26**

పట్టణంలోని ది స్కూల్ నందు శనివారం కిండర్ గార్డెన్ విద్యార్థులు చే పింక్ కలర్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ జనార్ధన్ రావు జె. పవార్ మాట్లాడుతూ పిల్లలు ఈ దశలోనే రంగులను భాగా గుర్తిస్తారని అన్నారు. పింక్ రంగులో వుండే పండ్లు, ఆహారం వాటి వల్ల ఎటువంటి ఉపయోగం ఉంటుందో పిల్లలకి తెలియజేయవలసిన అవసరం ఉంది అని తెలిపారు. విద్యార్థులు పింక్ రంగు దుస్తుల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మిస్ట్రెసెస్ పి.విశాల, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# అంతా నాకే తెలుసునని ఊబిలో పడుతున్నారు

**శ్రీకాళహస్తి పెన్ పవర్, జూలై 26**


సాంకేతిక పరిజ్ఞానం రోజు రోజుకు జెట్ స్పీడ్తో పరుగులు తీస్తుందని అయితే మనిషి తనకు సర్వం తెలుసుననే అజ్ఞానంతో ఊబిలో



ఇరుక్కుంటున్నారని హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ సాహెబ్ అన్నారు. శుక్రవారం జామియా మస్జిద్లో ప్రత్యేక ప్రార్థనల తరువాత ఆయన దివ్యఖుర్ ఆన్లోని అంశాలను వివరిస్తూ ఏ పని అయినా సమస్యతో కూడుకున్నదన్నారు. అలాగే ఇస్లాం మత ఆచరణకూడా కష్ట సాధ్యమైనదే అయితే ఆచరిస్తే అంతసులభమైన అంశం మరోకటి లేదన్నారు. తనకు ఏం తెలియదనే భావంతో సాధన చేయాలన్నారు.

# వీఎస్‌యూలో ఘనంగా కార్గిల్ విజయ్ దివస్

## అమరవీరుల త్యాగానికి ఘన నివాళి






**వెంకటాచలం, (పెన్ పవర్) జూలై 26**

కాకుటూరులోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలోని సి.వి. రామన్ సెమినార్ హాల్ నందు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ఘనంగా కార్యక్రమం నిర్వహించబడింది. 1999లో జరిగిన కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన అమరవీరుల త్యాగాన్ని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని విశ్వవిద్యాలయం సింహపురి వైద్యసేవా సమితి నెల్లూరు వారి అనుబంధముగా నిర్వహించింది. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత అతిథిగా హాజరై, మాట్లాడుతూ.......దేశాన్ని రక్షించేందుకు ప్రాణాలను అర్పించిన కార్గిల్ యుద్ధ వీరుల త్యాగం అనిర్వచనీయమైనది. విద్యార్థులు ఆదేశభక్తిని తమ జీవితాల్లో ఆచరణలో పెట్టాలి. దేశసేవా భావం, నైతికత మనలో ఉండాలి." "మా కుటుంబంలో దేశ సైన్యంలో సేవ చేస్తున్నవారు చాలామంది ఉన్నారు. అలాంటి కుటుంబంలో పుట్టినందుకు నాకు గర్వంగా ఉంది. "ఇప్పటి తరం యువత కార్గిల్ అమర వీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని, సేవా దృక్పథంతో సమాజంలో మార్పు తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకోవాలి. విద్యను దేశానికి ఉపయోగపడే విధంగా తీర్చిదిద్దుకోవాలి," అని ఆకాంక్ష వ్యక్తం చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన శ్రీ ఎన్.వి. సుబ్బారావు, ట్రైబల్ ప్రాజెక్ట్ జిల్లా కోఆర్డినేటర్, మాట్లాడుతూ.. కార్గిల్ వీరులు ఆదర్శప్రాయులు. దేశభక్తి కేవలం యుద్ధ రంగానికి పరిమితం కాదు్మ అది ప్రతి పౌరుడి జీవితంలో సేవారూపంలో వ్యక్తమవుతుంది. విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ మాట్లాడుతూ.....కార్గిల్ విజయ్ దివస్ అనేది త్యాగానికి, ధైర్యానికి, దేశభక్తికి ప్రతీక. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయి." "విద్యార్థులు పాఠ్యబోధనలోనే కాకుండా, సమాజంలో మార్పు తీసుకొచ్చే పౌరులుగా ఎదగాలి. దేశాన్ని ప్రేమించడం అనేది కార్యాలలో వ్యక్తం కావాలి," అని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో 2 నిమిషాల మౌనం పాటించగా, అనంతరం శ్రీ ఎన్.వి. సుబ్బారావును విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా. కె. సునీత మరియు ప్రిన్సిపాల్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా ఆర్ ప్రభాకర్, పి.ఆర్.ఓ డా కోట నీల మని కంట, ఇంగ్లీష్ విభాగ అధిపతి డా శ్యాం సుందర్ భగవాన్, డా యం. ఒబులపతి, మరియు విశ్వవిద్యాలయ విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న రాష్ట్ర హోం మంత్రి



**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 26 :**

శ్రీకాళహస్తీశ్వరుని రాష్ట్ర హోం శాఖ మంత్రి వలగపూడి అనిత దర్శించుకున్నారు. స్థానిక నాయకులు ఆలయ అధికారులు ఆమెకు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని ఆమె అన్నారు. రాష్ట్రంపై దుష్టశక్తుల ప్రభావం ఉండకూడదని దేవుని ప్రార్థించానని, పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో ట్రాఫిక్ సమస్య లేకుండా తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత వెల్లడించారు.

# ఎంవీఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్



**పలమనేరు,పెన్ పవర్, జులై 26**

పట్టణంలోని ఎంవీఆర్ డిగ్రీ కళాశాల నందు ఎన్.ఎస్.ఎస్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మిసుధ విద్యార్థుల నుద్దేశించి కార్గిల్ యుద్ధ విశేషాలు, ప్రాముఖ్యతను,సైనికుల త్యాగాలను గురించి విద్యార్థులకు వివరించారు.కార్గిల్ విజయంపై విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించి,విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ ఎంవిఆర్ రెడ్డి అధ్యాపక బృందం, ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు విద్యార్థులు పాల్గొని అమరులైన సైనికులకు ఘనంగా నివాళులర్పించారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించిన డాక్టర్ ఖాదర్ వలీ



**బోగోలు - పెన్ పవర్ జులై 26**

బోగోలు మండల పరిధిలోని కోవూరు పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను శనివారం నెల్లూరు జిల్లా కుష్టు, క్షయ, నివారణ అధికారి డాక్టర్ ఖాదర్ వలీ సందర్శించారు. అనంతరం వైద్యశాలలోని ల్యాబ్ ,పలు రికార్డులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. తదుపరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ నందు నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ, టీ.బి. వ్యాధిని అరికట్టాలన్న లక్ష్యంతో కేంద్రం ముక్తి భారత్ అభినయ్ ఇంటెన్సీ ఫైట్ టీ.బీ పేరిట ప్రత్యేక కార్యక్రమం చేపట్టిందని అన్నారు. అందులో భాగంగానే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జూన్ 2 వ తేదీ నుండి బాధితులు, అనుమానితులు, దీర్ఘకాలిక, వ్యాధుల ఉన్న వారి వివరాలు సేకరిస్తామని తెలిపారు.

# జాతీయరోడ్ల నిర్మాణాల్లో ఇరువైపులా పచ్చదనం ఉండే విధంగా ప్రణాళిక అమలు చేయాలి

## కేంద్రసాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయల్



**చిత్తూరు, పెన్ పవర్, జూలై 26**

ఎక్స్ ప్రెస్ హైవే నిర్మాణం అటవీభూముల ద్వారా వెళితే అటవీ నిబంధనల ప్రకారం పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రప్రకాష్ గోయలు తెలిపారు. శనివారం జిల్లా సచివాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాలో పలమనేరు రిజర్వ్ ఫారెస్ట్ మరియు టేకుమంద ఎక్స్ టెన్షన్ లో నిర్మిస్తున్న నాలుగు లైన్ల బెంగళూరు చెన్నై గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ వే రెండవ విడత పనులపై రాష్ట్ర చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ శ్రీధర్ తో కలిసి కేంద్ర సాధికార కమిటీ సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అనంతపురం తిరుపతి కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ యశోదభాయ్ సెల్వం, డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ భరణి ఎన్.హెచ్.ఎ.ఐ. ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కేంద్ర సాధికార కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. నేషనల్ బోర్డ్ ఫర్ వైల్డ్ లైఫ్ స్టాండింగ్ కమిటీ సూచనలను అనుసరించి చిత్తూరు అటవీ డివిజన్ పరిధిలోని 7.1 కిలోమీటర్ల రహదారి మరియు రాయల ఎలిఫెంట్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో రహదారి రోడ్డు నిర్మాణం చేపట్టడంలో భాగంగా వన్యప్రాణులు రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రహదారులను నిర్మించాలని తెలిపారు. కేంద్ర రోడ్డు రవాణా శాఖ ఆదేశాల మేరకు రహదారి వెంబడి అనుకూలించిన ప్రదేశాలలో చిన్న ప్రాణులు స్వేచ్ఛగా వెళ్లేందుకు అండర్ పాసులు నిర్మించాలని తెలిపారు.ప్రతిపాదిత ఎక్స్ ప్రెస్ వే ను వన్యప్రాణులు అడ్డంగా దాటకుండా ఉండేలా నిర్మాణాలు చేపట్టాలన్నారు. ప్రత్యేకించి ఏనుగుల కోసం కర్ణాటక ఆర్టీసీ శాఖ బందిపూర్ మరియు నాగర హోల్ నేషనల్ పార్కులలో అమలు చేసిన యాంత్రిక రైల్వే అడ్డంకి రూపకల్పన విధానంను జిల్లాలో అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.అన్ని ప్రాణులు దాటి దగ్గర రహదారికి కింది వైపుగా చైన్ లింక్ ఫెన్స్ ఏర్పాటు చేయడం ద్వారా చిరుతలు స్లాక్ బీర్స్ వంటి వన్యప్రాణులకు అనుకూలిస్తుందని తెలిపారు.వన్యప్రాణుల కదలిక అధ్యయనానికి ఎన్.హెచ్.ఎ.ఐ నుండి నిధులు సమకూర్చి జిపిఎస్ గ్రీన్ ఫీల్డ్ కారిడార్ వినియోగించి ప్రాంతీయ సంస్థలు పరిశోధకులు వన్యప్రాణుల సంరక్షణ అధికారి జిల్లా అటవీ అధికారి మరియు ఫీల్డ్ సిబ్బందిని కలుపుకొని ఒక పరిశోధనా ప్రాజెక్టును అమలు చేయాలన్నారు. జీవవైవిధ్యాన్ని పరిరక్షించుటకు ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో పది కిలోమీటర్ల లోపల వన్యప్రాణుల సంరక్షణకు తక్షణ స్పందన బృందాన్ని ఏర్పాటు చేయడానికి చర్యలు చేపట్టాలన్నారు. రహదారి నిర్మాణంలో భాగంగా అడవులు తరుగుతున్న నేపథ్యంలో అందుకు సమాన స్థలంలో పునః అటవీకరణ బాధ్యత చేపట్టాలన్నారు.దీంతో పాటు ప్రభావిత గ్రామాల నివాస్తులకు పునరావాస సౌకర్యాలు కల్పించాలని తెలిపారు.నిర్మాణ దశలోనూ మరియు పూర్తయిన తర్వాత ఎక్స్ ప్రెస్ వే వల్ల అడవులు, ప్రకృతి పై పడే ప్రభావాన్ని నిరంతరం పరిరక్షిస్తూ అవసరమైన నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు.

# మాజీ రాష్ట్రపతి ఏ పి జె అబ్దుల్ కలాంకు నివాళులు

**గూడూరు, పెన్ పవర్,జూలై 27:**

భారత మాజీ రాష్ట్రపతి దివంగత డా. ఏపీజే అబ్దుల్ కలాం పదవ వర్ధంతిని పురస్కరించుకొని, డా. ఏపీజే అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గూడూరు కోర్టు ప్రాంగణంలో ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ఏడవ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బి. సులోచన రాణి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి, మొక్కలు నాటి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ, ఎ పి జె అబ్దుల్ కలాం నిరాడంబర జీవితం, నిజాయితీ దేశ యువతకు ఆదర్శమన్నారు. ఈ సందర్భంగా కోర్టు ప్రాంగణంలో నాలుగో తరగతి మహిళా ఉద్యోగులకు చీరలు పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు సయ్యద్ తాజుద్దీన్ మాట్లాడుతూ, ట్రస్టు ద్వారా మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేయనున్నట్టు తెలిపారు. న్యాయవాది అరవ పార్వతయ్య మాట్లాడుతూ, అబ్దుల్ కలాం విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తారన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ






**కావలి: పెన్ పవర్-( ఆర్సీ ఇంచార్జ్) జులై 26**

కావలి నియోజకవర్గంలోని 96 మంది లబ్ధిదారులకు రూ. 71,66,072 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అందజేశారు. శనివారం పట్టణంలోని సెల్ఫీ పాయింట్ వద్ద 100 అడుగుల ఎత్తులోని జాతీయ జెండా నీడన లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడి, పలు కార్పొరేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొంది ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించని, సొంత నిధులు వెచ్చించుకున్న అర్హులైన పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని, ముఖ్యంగా వైద్య రంగంలో అందుబాటులో ఉన్న ఈ సేవలు అనేక కుటుంబాలకు ఆసరాగా నిలుస్తున్నాయని ఆయన వివరించారు. రాష్ట్ర స్థాయిలో అత్యధికంగా రికార్డు స్థాయిలో కావలి నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఇప్పటివరకు 534 మంది లబ్ధిదారులకు రూ. 5,11, 84,072 ఆర్థిక సహాయం అందజేయడం జరిగిందని తెలిపారు. నిరంతరం రాష్ట్ర ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రజల గుండెల్లో నిలిచి ఉంటుందని ఆయన ఆకాంక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ప్రభుత్వం అందిస్తున్న సహాయం వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, కావలి పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పోతుగంటి అలేఖ్య, కావలి రూరల్ మండల అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, సీనియర్ నాయకుడు మధుబాబు నాయుడు, బోగోలు మండల టీడీపీ అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, అల్లూరు మండల టీడీపీ అధ్యక్షులు బండి శ్రీనివాసులు రెడ్డి, దగదర్తి మండల టీడీపీ అధ్యక్షులు అల్లం హనుమంతరావు, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు బీద గిరిధర్, కొండూరు పాల్ శెట్టి, లబ్ధిదారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకంవరసిద్దుడి సేవలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్



**కాణిపాకం పెన్ పవర్ జూలై 26**

కాణిపాకం స్వయంభూ వరసిద్ది వినాయక స్వామిని పూతలపట్టు ఎమ్మెల్యేకలికిరిమురళీమోహన్ శనివారం దర్శించుకున్నారు ఎమ్మెల్యేకిఆలయ మర్యాదలతో అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే తో పాటుగా అస్సాం రాష్ట్రం కామాఖ్య అమ్మవారి ఆలయ పండితులు దీక్షిత్ పండిట్ వారి బృందం ఉన్నారు. స్వామి వారిని దర్శనంతరం ఆలయ వేద ఆశీర్వాద మండపంలో వీరికి ఆలయ ఈవో పెంచల కిషోర్ స్వామి వారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి వారి తీర్థప్రసాదాలు, చిత్రపటాన్ని అందజేశారు.

## మున్సిపల్ సీనియర్ అసిస్టెంట్ సుబ్రహ్మణ్యంకు వీడ్కోలు సన్మానం



**పలమనేరు,పెన్ పవర్, జులై 26**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పట్టణ పురపాలక సంఘములో ఇంజనీరింగ్ విభాగము నందు ఈ1 క్లర్క్ గా విధులు నిర్వహిస్తున్న సీనియర్ అసిస్టెంట్ సుబ్రమమ్యం పదోన్నతిపై నూజివీడు పురపాలక సంఘ మేనేజర్ గా బదిలీ అయిన సందర్భంగా ఆయనకు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం నిర్వహించారు.శనివారం నిర్వహించిన ఈకార్యక్రమంలో వక్తలు సుబ్రమమ్యం యొక్క సేవల గురించి కొనియాడారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ తో బాటు డిప్యూటి ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ సురేష్ బాబు, మున్సిపల్ మేనేజర్ ఖాదర్ మొహిద్దీన్, అసిస్టెంట్ ఇంజనీర్ స్నేహప్రియ, మెప్మా బాబా,సి.ఓ లు పురపాలక సంఘ సిబ్బంది,వార్డు సచివాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు సుబ్రహ్మణ్యంగౌడ్ , ఖాజాపీర్, కుమార్ శెట్టి, కిరణ్ కుమార్,ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు నాగరాజు, మునిసిపల్ కాంట్రాక్టర్లు మరియు ఇతరులు పాల్గొన్నారు.

## వేటపాలెం పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్సైగా జగ్జీవన్ రావ్

**వేటపాలెం,పెన్ పవర్,జులై 26**

నూతనంగా ఎంపికైన ట్రైనీ ఎస్సై జగ్జీవన్ రావ్ శిక్షణలో భాగంగా వేటపాలెం పోలీస్ స్టేషన్లో శనివారం రిపోర్ట్ చేశారు. ఎస్సై జనార్దన్ ను కలసి శిక్షణ నిమిత్తం వచ్చానని తెలిపారు. స్టేషన్ పనితీరు, ప్రజలతో సంబంధాలు, లా అండ్ ఆర్డర్ నిర్వహణ, ఫిర్యాదులపై ఎఫ్ఎస్ఐఆర్ నమోదు, ఉన్నత అధికారులతో వ్యవహరించే తీరుపై శిక్షణ పొందనున్నారు.




## విద్యార్థి దశ నుండే జీవన నైపుణ్యాలు పెంచుకోవాలి


### భిన్నంగా ఆలోచించి సమస్యలు పరిష్కరించుకోవాలి





**శ్రీకాళహస్తి పెన్ పవర్, జులై 26 :**

శ్రీకాళహస్తి రూరల్ మండలం ఓబులాయిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు జీవన నైపుణ్యాలు లైఫ్ స్కిల్స్ కెరియర్ గైడెన్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపి మాట్లాడుతూ ప్రగతి సంస్థ విద్యార్థులకు జీవన నైపుణ్యాలపై సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో సమస్యలు ఏర్పడినప్పుడు పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించడం ఎంతో అభినందనీయమని తెలిపారు ప్రగతి సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ లైఫ్ స్కిల్స్ నిపుణులు నారాయణ మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడి కురికాకుండా ఎలాంటి వైఫల్యాలు క్లిష్ట పరిస్థితులు ఏర్పడిన మానసిక సంఘర్షణకు లోను కాకుండా సమస్యలు ఎదుర్కొని ఆలోచనతో అధిగమించి విజయాలు సాధించాలని తమకు ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు స్నేహితులతో ఉపాధ్యాయులతో తల్లిదండ్రులతో చర్చించాలన్నారు, పరీక్షల్లో మార్కులే ప్రధానం కాదని జీవితంలో అనేక



వైఫల్యాలు దాటి ఎదగాలని సామాజికంగా ఆర్థికంగా వెనుకబడిన వారు ఆత్మన్యూనతా భావానికి లోను కాకుండా ఆత్మవిశ్వాసంతో జీవితంలో విజయాలు సాధించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రగతి సంస్థ శ్రీకాళహస్తి సమన్వయకర్త చంద్రశేఖర్ కో కన్వీనర్ రామచంద్రయ్య పాల్గొన్నారు.

## జాతీయ క్యాన్సర్ గ్రిడ్ - ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ 3వ వార్షిక సమావేశం

### తిరుపతిలో నిర్వహించారు - అందరికీ అందుబాటులో ఉండే క్యాన్సర్ చికిత్సపై దృష్టి

**తిరుపతి/పెన్ పవర్/జూలై 26, 2025:**

జాతీయ క్యాన్సర్ గ్రిడ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ చాప్టర్ వారు జూలై 26 మరియు 27 తేదీల్లో శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ – అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతిలో తమ 3వ వార్షిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్‌లోని ప్రముఖ క్యాన్సర్ డాక్టర్లు పాల్గొన్నారు. 2012లో టాటా మెమోరియల్ సెంటర్ ప్రారంభించింది. ఇది దేశవ్యాప్తంగా ఉన్న క్యాన్సర్ ఆసుపత్రులు, పరిశోధన సంస్థలు, సేవా సంస్థలతో కలిసి పనిచేస్తోంది. దీని ప్రధాన లక్ష్యం – క్యాన్సర్ నివారణ, గుర్తింపు, చికిత్స కోసం సమాన ప్రమాణాలు రూపొందించడం, మంచి వైద్య సేవలు అందించటం మరియు పరిశోధనలను ప్రోత్సహించటం. గత దశాబ్దంలో ఆంధ్రప్రదేశ్‌లోని విశాఖపట్నంలో హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ – రీసెర్చ్ సెంటర్ వంటి కేంద్రాలు ప్రారంభమయ్యాయి.



ప్రభుత్వంతో ఒప్పందం ద్వారా స్టేట్ చాప్టర్ ఏర్పాటు చేయబడింది. ప్రస్తుతం రాష్ట్రంలోని 19 ఆసుపత్రులు ఇందులో సభ్యులుగా ఉన్నారు. రూపొందించిన చికిత్స మార్గదర్శకాలను కేంద్ర ప్రభుత్వం కూడా దత్తత తీసుకుంది. వీటిని ఆంధ్రప్రదేశ్‌లో అన్ని క్యాన్సర్ కేంద్రాల్లో ఒకే విధంగా అమలు చేయడం ఈ చాప్టర్ ముఖ్య ఉద్దేశం. గతంలో 2023, 2024లో కూడా విజయవంతంగా సమావేశాలు నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సరం సమావేశానికి డాక్టర్ ఉమేష్ మహంత్‌శెట్టి (హోమీ భాభా క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్) మరియు డాక్టర్ ప్రసాంత్ పెనుమాడు (వైద్యనిర్దేశకులు) నాయకత్వం వహించారు. ఈ సమావేశం ప్రధాన థీమ్: జ"సాధారణ క్యాన్సర్లకు సంబంధించిన మార్గదర్శకాలను అమలు చేయడం ద్వారా అందరికీ అందుబాటులో ఉండే చికిత్స అందించడం (డా. ఎన్‌టీఆర్ వీఎస్‌టీ పథకం ద్వారా)" ఈ సమావేశం జీనిటో–యూరినరీ, గ్యాస్ట్రోఇంటెస్టినల్ మరియు లివర్ సంబంధిత క్యాన్సర్లపై దృష్టి సారించింది. ఈ మార్గదర్శకాలను పథకాల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి డాక్టర్లతో చర్చలు జరిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా శ్రీ ఎం.టి. కృష్ణబాబు (ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, ఆరోగ్యశాఖ, ఆంధ్రప్రదేశ్) ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. గౌరవ అతిథులుగా డాక్టర్ సి.ఎస్. ప్రమేష్ (టాటా మెమోరియల్ హాస్పిటల్ డైరెక్టర్), డాక్టర్ కైలాష్ శర్మ, డాక్టర్ ఉమేష్ మహంత్‌శెట్టి, శ్రీ దినేశ్ కుమార్ పాల్గొన్నారు. ప్రభుత్వం అందరికీ సమానమైన, ఖర్చు తక్కువ అయిన క్యాన్సర్ చికిత్సను అందించేందుకు కట్టుబడి ఉందని స్పెషల్ చీఫ్ సెక్రటరీ చెప్పారు. డాక్టర్ ఉమేష్ మాట్లాడుతూ – ఈ సమావేశం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా క్యాన్సర్ రోగులకు ఉత్తమ సేవలు అందించడానికి మార్గాలు సిద్ధం అవుతున్నాయని అన్నారు. మరియు డాక్టర్ ప్రసాంత్‌ను కార్యక్రమం నిర్వహించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

**జాతీయ క్యాన్సర్ గ్రిడ్ గురించి:** 2012లో టాటా మెమోరియల్ సెంటర్ ద్వారా ప్రారంభించిన దేశవ్యాప్తంగా క్యాన్సర్ ఆసుపత్రులు, పరిశోధన కేంద్రాలను కలుపుతుంది. దీని ఉద్దేశం – క్యాన్సర్ చికిత్సలో ఒకే విధమైన ప్రమాణాలు అమలు చేయడం, సరసమైన సేవలు అందించడం, పరిశోధనలను ప్రోత్సహించడం, మరియు డాక్టర్లకు శిక్షణ కల్పించడం. శ్రీ వెంకటేశ్వర క్యాన్సర్ కేర్ – అడ్వాన్స్డ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, తిరుపతిలోని ఆధునిక క్యాన్సర్ ఆసుపత్రి. ఇది టాటా ట్రస్ట్ మరియు తిరుమల తిరుపతి దేవస్థానం భాగస్వామ్యంలో రూపొందించబడింది. లక్ష్యం – అందరికీ నాణ్యమైన క్యాన్సర్ చికిత్సను అందించటం. ఇక్కడ వైద్య, రేడియేషన్, శస్త్ర చికిత్సలతో పాటు పల్లియేటివ్ కేర్ కూడా అందిస్తున్నారు.



## ఏడోవ చిన్న తరహా నీటి వనరుల గణన ప్రారంభం

### తాహసిల్దార్ పి. శ్రవణ్ కుమార్




**కావలి పెన్ పవర్ – (ఆర్సీ ఇంచార్జ్) జులై 26**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఏడోవ చిన్న తరహా నీటి వనరుల గణన కార్యక్రమం మండలంలో ప్రారంభమైందని తాహసిల్దార్ పి. శ్రవణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గణన ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న వ్యవసాయ నీటి వనరులైన చెరువులు, కుంటలు, చెక్ డ్యాములు, బోరు బావులు, తవ్వకపు బావుల, వివరాలను సేకరించి ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ గణన పనుల కొరకు ప్రతి గ్రామానికి సంబంధించిన గ్రామ రెవెన్యూ అధికారి మరియు గ్రామ రెవెన్యూ సహాయకులను నియమించినట్లు వెల్లడించారు. కావున మండల పరిధిలోని ప్రజలందరూ ఏడోవ చిన్న తరహా నీటి వనరుల గణనకు పూర్తి స్థాయిలో సహకరించి, తమ వ్యవసాయ నీటి వనరులైన బోరు బావులు మరియు తవ్వకపు బావుల వివరాలను సంబంధిత గ్రామ రెవెన్యూ అధికారులు, సహాయకులకు తెలియజేయవలసిందిగా కోరారు. ఈ గణన కొరకు కేటాయించిన గ్రామ రెవెన్యూ అధికారులు వెంటనే ఈ పనిపై శ్రద్ధ వహించి, ఆగస్టు 15వ తేదీలోపు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ గణన రాష్ట్రంలో నీటి వనరుల సమగ్ర సమాచారాన్ని అందించి, భవిష్యత్ నీటిపారుదల ప్రణాళికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.

## పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

### ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంఈఓ



**కావలి పెన్ పవర్ (ఆర్సీ ఇంచార్జ్) జులై 26**

యడవల్లి వెంకట సాయి మౌనిక వాళ్ళ అన్న సాయి సుమంత్ పుట్టిన రోజు సందర్భంగా పట్టణంలోని వడ్డిపాళెం లో ఉన్న మున్సిపల్ ప్రాథమిక పాఠశాల లో శనివారం మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య చేతుల మీదుగా విద్యార్థుల కు ఎక్సమ్స్ ప్యాడ్స్,నోట్ బుక్స్ పెన్సిల్స్, పెన్స్, పలకలు, స్కేల్ లు పంపిణీ చేశారు. ఈ కార్య క్రమమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ మహేష్ ఉపాధ్యాయులు దితరులు పాల్గొన్నారు.

## మహిళలతోనే గ్రామాభివృద్ధి -నన్నం ప్రిస్కిల్లా

**పెళ్లకూరు, పెన్ పవర్, జూలై 26**

పెళ్లకూరు మండలం జడ్పిటిసి నన్నం .ప్రిస్కిల్లా జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, కార్యక్రమ శిక్షణాంతరం ఆమె విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుచూ గ్రామాలలో మహిళలు ఆర్థికాభివృద్ధిని సాధించడం ద్వారా గ్రామ రూపురేఖలను మార్చి పురోగతి వైపు వెళ్లే విధంగా తీర్చిదిద్దడం అన్న కార్యక్రమం మహిళ వల్లే సాధ్యమవుతుందని దీనికి మా వంతు సహాయ,సహకారాన్ని అందిస్తామని ఆమె తెలియజేశారు, త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలను పర్యటించి మహిళలతో చర్చించి ఏఏ గ్రామాలలో ఎలాంటి అభివృద్ధి పనులు వెనకబడి ఉన్నాయి, వాటికి ఎలాంటి చర్యలు తీసుకొని ముందుకు వెళ్లాలి ఎవరిని భాగస్వామ్యం చేసుకొని పోవాలన్నది ప్రణాళిక రూపొందించుకొని గ్రామల అభివృద్ధికి తోడ్పడతామని ఆమె తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు మండలాధ్యక్షులు, మాస్టర్ ట్రైనర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



## మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లకు జిఎంసి ఆహ్వానం...

**కమిషనర్ పులి శ్రీనివాసులు**



**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో వార్డ్ లవారీగా కార్యాచరణ సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటున్నామని, స్వచ్ఛ గుంటూరు – క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్ధులు, వివిధ సంస్థల నుండి డిజైన్లను ఆహ్వానిస్తున్నామని, బెస్ట్ డిజైన్ గా ఎంపికైన డిజైనర్ కు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్ధులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 15వ తేదీలోపు జిఎంసి వాట్సఅప్ నం. 9849908391 కు లేదా జిఎంసి మెయిల్ ఐడికి పంపవచ్చని తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన, విన్నకోట సురేష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వారి కార్యాలయం పునఃనిర్మాణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు సరికొత్త మౌలిక వసతులతో కూడిన కార్యాలయం నిర్మాణం అవసరమైందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పారదర్శకంగా సేవలందించడమే ఈ కార్యాలయ పునఃనిర్మాణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన న్యాయవాదుల సదస్సు....

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట లో న్యాయవాదుల సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు హాజరై, న్యాయవాదులతో సన్నిహితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు విడుదల రజినీ, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల భార్గవ్ సుధీర్ రెడ్డి, లీగల్ సెల్ నాయకురాలు మాధవి, మరియు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన లీగల్ సెల్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాదులు పాల్గొని సభను విజయవంతం చేశారు. అనంతరం పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, నాయకుల మీద కేసులు ఏ విధంగా పెట్టాలో, ఏ ఏ సెక్షన్లు బనాయించాలో, రిమాండ్ రిపోర్టు ఎలా తయారు చేయాలో కూడా తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి పోలీసులకు సమాచారం ఇస్తున్నారని, ఈ రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే పలనాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అత్యధికంగా రాజకీయపరమైన కేసులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో లీగల్ సెల్ అవసరం ఎంతో ఉందని, వారు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై ఎక్కడైనా కేసులు బనాయించిన వెంటనే సత్వరమే స్పందించి న్యాయ సహాయం అందిస్తున్నారని, అవసరమైతే పోలీస్ స్టేషనులకు సైతం వెళుతున్నారని, రాష్ట్రస్థాయిలో మనోహర్ రెడ్డి, జిల్లా స్థాయిలో మాధవి ఎంతో చక్కగా పనిచేస్తున్నారని, కేసులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు న్యాయ సహాయం అందిస్తున్నారని, ప్రస్తుత రాజకీయాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి న్యాయవాదుల అవసరం ఎంతో ఉందని, వారి సేవలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉపయోగించుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని తిరిగి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని చెబుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉచితంగా సేవలందిస్తూ తమ విలువైన కాలాన్ని వెచ్చిస్తున్న న్యాయవాదులను గుర్తుపెట్టుకుని, భవిష్యత్తులో వారికి పార్టీ లోను మరియు ప్రభుత్వం లోను సముచితమైన గౌరవ స్థానాన్ని కల్పిస్తామని చెప్పారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజాసేవా అంశాలపై న్యాయవాదుల పాత్ర, న్యాయ రంగ అభివృద్ధి మీద గౌరవనీయులంతా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి న్యాయవాదుల భాగస్వామ్యం ముఖ్యమని, వారి సేవలు అపారమని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి తో సంప్రదించి పల్నాడు జిల్లా లీగల్ టీం సభ్యులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమైనంత త్వరలో సమావేశం ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ జైలుకు అన్ని వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 26:**

మంత్రి కొల్లు రవీంద్రకు 45వ డివిజన్ ప్రజలు ప్రజా దర్బార్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ జైలు కు డ్రైనేజీ లేని కారణంగా చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున సబ్ జైలుకు డ్రైనేజీ ను వెంటనే వేయించాలని స్థానిక ప్రజలు కోరినందున సబ్ జైలు నుండి మురుగుపోయేందుకు డ్రైనేజీ కోసం సబ్ జైల్ సూపరిండెంట్, పి. రమేష్ పర్యవేక్షణలో సబ్ జైలు వద్దకు శనివారం వెళ్లి పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు డ్రైనేజీకి ఎస్టిమేషన్లు వేయించుటకు గాను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా 45వ డివిజన్ లోని చుట్టు ప్రక్కల ప్రజలు ప్రతినిత్యం వాడే మురుగునీరు సబ్ జైలు నుండి బయటకు పోక దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు స్థానిక ప్రజలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజాదర్బార్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించడానికి రావడం జరిగింది అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేదని, పక్కనే ఆర్టీసీ బస్టాండ్ ఉండటంతో ఎటు నుంచి డ్రైనేజీ వేస్తే సబ్ జైలుకు బాగుంటుందో పరిశీలించడానికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వారి సహాయాన్ని కూడా ఆర్టీసీ ద్వారా అందించడానికి విచ్చేశారు అన్నారు. సబ్ జైలుకు మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో డ్రైనేజీ, రోడ్డు అన్ని వసతులు కల్పించే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో సబ్ జైలుకు అవసరమైన సౌకర్యా లు అన్ని మంత్రి కొల్లు రవీంద్ర కల్పిస్తారు అన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నంలో భాగంగా,అధికారులు విస్తృతంగా తనిఖీలు...



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 26**

నిషేధిత ప్లాస్టిక్ నిరోధానికి సిఎం సి ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది శనివారం నాడు ఒకటవ డివిజన్ లో విస్తృత తనిఖీలు చేపట్టారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణారావు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత తనిఖీలు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, బాక్సులు, గ్లాసులు మొదలైనవి)స్వాధీనం పరుచుకు న్నారు. ప్రధాన వాణిజ్య ప్రాంతాలు,మార్కెట్లు, రెస్టారెంట్లు మరియు దుకాణా లపై ప్రత్యేక బృందాలు దాడులు చేశాయి. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ ప్లేట్లు, కప్పులు వంటి నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపై అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో,అనేక దుకాణాలు మరియు వ్యాపార సంస్థలు నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. వీటిలో కొన్నింటికి భారీ జరిమానాలు విధించగా, మరికొన్నింటికి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చిన్నపాటి కిరాణా దుకాణాలు, పండ్ల విక్రయదారులు మరియు వీధి వ్యాపా రులు ఇంకా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోలేదని అధికారులు గుర్తించారు.


**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిరోధం చాలా ముఖ్యం...**

పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు మా తనిఖీలు కొనసాగుతాయి. ప్రజలు మరియు వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వి నియోగపరచదగిన వస్తువులను ఉపయోగించాలని మేము కోరుతున్నాము" అని పట్టణ పురపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది నెలలుగా ప్లాస్టిక్ నిరోధక చట్టాలను కఠినతరం చేసినప్పటికీ,పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఇంకా పెద్ద సమస్యగానే ఉంది. ఈ విస్తృత తనిఖీల ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని మరియు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానటరి ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణరావు స్పష్టం చేశారు.

## చేనేత ఉద్యమ సూరీడు 'ప్రగడ కోటయ్య'

చీరాలలో ఘనంగా ప్రజాబంధు ప్రగాఢ కోటయ్య జయంతి.

ప్రగాఢ కోటయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించినా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య .



**చీరాల,పెన్ పవర్,జులై 26**

చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ 'ప్రగడ కోటయ్య' కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘానా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అభివృదికై గాక రైతాంగ , బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు . స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య ,,, చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు .నాటికీ,నేటికీ వ్యక్తిగతంగానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో ముందుకుసాగుతామన్నారు .ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం చెరుకూరి తిరపతిరావు





**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు హిందూ కాలేజ్ సెంటర్ వద్దగల అమర జవానుల స్మారక చిహ్నం వద్ద, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరపతిరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ సూపరెంటెంట్ ఆనందరావు, క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, మాజీ సైనికుడు తోట శ్రీనివాసరావు అనేకమంది మాజీ సైనికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించాము 1999 జూలై 26 అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో భారత వీర సైనికులు తమ త్యాగాలతో, పాకిస్తాన్ ను ఓడించి మువ్వన్నెల జెండా ఎగురవేసిన రోజు మన సైనికుల వీరోచిత పోరాటంతో విజయం సాధించిన జూలై 26ను మనందరం కార్గిల్ విజయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1998-1999 పాకిస్తాన్ఢ భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో 527 మంది సైనికులు అమరులవ్వగా వారి త్యాగాలకు ప్రతీకగా వారికి ఈరోజు నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్సులు తోట శ్రీనివాసరావు, బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ ఈదర శ్రీనివాసరెడ్డి, కుమార్ గౌడ్, సురేష్, సాధు రామకృష్ణ, జితేంద్ర గుప్తా, సురేష్ జైన్, కుద్దూస్, రఫీ, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునీకరణ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై,26**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా సైన్స్ ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి శనివారం ప్రారంభోత్సవం చేసినట్లు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు,బేబీ, శ్రీనివాసరావు,కిషోర్ లు తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ విద్యార్థిని, విద్యార్థులను భావిశాస్త్ర వేత్తలుగా తయారు చేయడానికి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని ఆ లవరచ్చు కోవడానికి దోహదం చేస్తుందని అన్నారు."ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, ఎస్టేట్ బాబు,శివరామకృష్ణ, వెంకటస్వామి. తదితరులున్నారు.



